





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
అక్టోబరు 6, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## నాలుగు పేర్లతో ఏఐసీసీకి జూబ్లీహిల్స్ లిస్ట్

**ప్రతిపాదించిన ఇన్‌చార్జి మంత్రులు**

**జాబితాను 3 పేర్లకు కుదించే అవకాశం**

**ఉప ఎన్నిక ప్రచారంపై మీనాక్షి, మహేశ్‌గౌడ్ సమీక్ష**

హైదరాబాద్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి నలుగురు నేతల పేర్లను ఇన్‌చార్జి మంత్రులు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. స్థానిక నేతలు నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, అంజన్‌కుమార్ యాదవ్‌ల పేర్లను వారు ప్రతిపాదించినట్లు సమాచారం. గెలిచే అవకాశం ఉన్న నేతల పేర్లను ప్రతిపాదించాల్సిందిగా ఉప ఎన్నికకు ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల సూచించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నాలుగు పేర్లను ప్రతిపాదిస్తూ

2లో

## పుణ్యక్షేత్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

**ఏటా లక్షల మంది భక్తులు వస్తున్నారుదు... తదనుగుణంగా వసతులు పెంచాలి**

**ప్రధాన రహదారులతో అనుసంధానం**

**2 వేల హెక్టార్ల అటవీ భూమి కేటాయించాలని కేంద్రాన్ని అడుగుదాం**

**ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దాలి: సీఎం**



అమరావతి, తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం అభివృద్ధిపై సమీక్షించారు. దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఏటా లక్షల సంఖ్యలో శ్రీశైలం ఆలయానికి భక్తులు వస్తున్నందున మెరుగైన సదుపాయాలు ఎలా కల్పించాలి, మాస్టర్‌ప్లాన్, అటవీ శాఖ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆలయ అభివృద్ధికి 2 వేల హెక్టార్ల అటవీభూమి కేటాయించాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ శ్రీశైలానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా అన్ని రకాలుగా

2లో

## అమెరికాలో గ్యాంగ్ వార్..

**నడివీధిలో కాల్పులు, ఇద్దరి మృతి!**

**అమెరికాలోని అలబామాలో కాల్పుల కలకలం**

**రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య నడిరోడ్డుపై ఫైరింగ్**

**ఘటనలో ఇద్దరు మృతి, మరో 12 మందికి గాయాలు**

**క్షతగాత్రుల్లో ఏడుగురు 17 ఏళ్ల లోపు వారే**

**నిందితుల కోసం పోలీసుల గాలింపు**

2లో



## సుప్రీం సస్పెన్స్!

**బీసీ రిజర్వేషన్లపై తగ్గేది లేదు.. బలంగా వాదించండి**

**సీనియర్ న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి**

**అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ్ దవేలతో ఫోన్‌లో మంతనాలు**

**ఢిల్లీకి హుటాహుటిన భట్టివిక్రమార్క, పొన్నం, వాకిటి**

## బిహార్ ఎన్నికలునవంబరు 22లోపే

**ఛఠ్ పూజలాగే ఉత్సాహంగా పాల్గొనాలి**

**ఓటర్లకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పిలుపు**

**ఎన్నికల సన్నద్ధతపై పట్నాలో సమీక్ష**

న్యూఢిల్లీ, అక్టోబరు 5: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు.. శాసనసభ పదవీకాలం ముగిసే నవంబరు 22వ తేదీలోపే జరుగుతాయని ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ స్పష్టంచేశారు. ఛఠ్ పూజ(ఈ నెల 25 నుంచి 28 వరకు) మాదిరిగానే




2లో

## తన రాజీనామా వార్తలపై దానం నాగేందర్ క్లారిటీ



**ఎమ్మెల్యే పదవికి రాజీనామా అంటూ వస్తున్న వార్తలపై దానం స్పందన**


**సోషల్ మీడియా ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే**

**తాను ఎలాంటి రాజీనామా చేయడం లేదని స్పష్టం చేసిన నాగేందర్**

**ఈ తప్పుడు వార్తలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి**

తన పదవికి రాజీనామా చేస్తున్నానంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్ తీవ్రంగా స్పందించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అదంతా కేవలం దుష్ప్రచారం మాత్రమేనని ఆయన కొట్టిపారేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడి పూర్తి స్పష్టతనిచ్చారు.తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదని, ఈ పుకార్లను ఎవరూ నమ్మవద్దని దానం నాగేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "నాపై గిట్టనివాళ్లే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. నేను రాజీనామా చేస్తున్నాననే వార్త పూర్తిగా అవాస్తవం" అని ఆయన తేల్చిచెప్పారు. తనపై రాజకీయంగా కుట్ర జరుగుతోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. పార్టీకి, ప్రజలకు తాను ఎప్పుడూ అంకితభావంతో పనిచేస్తానని, పదవులు వదులుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఆటో డ్రైవర్లకు చంద్రబాబు చేసింది ఘరానా మోసం: షర్మిల



**ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై చంద్రబాబు సర్కారు మోసం చేసిందన్న షర్మిల**

**కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**గత వైసీపీ ప్రభుత్వానికి, ఇప్పటి టీడీపీకి ఈ విషయంలో తేడా లేదని వ్యాఖ్య**

**డ్రైవర్లందరి ఖాతాల్లో రూ.15 వేలు జమ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్**

**ట్యాక్సీ, భారీ వాహన డ్రైవర్లకూ ం పథకాన్ని వర్తింపజేయాలని సూచన**



## శిల్పారామం లో అలరించిన భరతనాట్య ప్రదర్శన....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా ఎక్సపిబిషన్ సందర్భంగా ఆదివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులూ శ్రీమతి అమృత శేషాంక్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, శ్లోక, దుర్గ కృతి, రుక్మిణి కౌతం, శ్లోకాంజలి, వర్ణం, దేవర్ణమా, శారదా స్తుతి,రవాణా స్తోత్రం , మంగళం అంశాలను అమృత శేషాంక్, భార్గవి, కృతిక, వైష్ణవి డిక్సీట్, స్నేహ, అశ్విని, వైష్ణవ శాస్త్రి , వైష్ణవి పి బి , లిషిత, సానిక, శ్రేయ, మాఘిలిని, గాయత్రి,అనికా, లితిక్ష, కారుణ్య లు ప్రదర్శించి మెప్పించారు.

# సిటీ బస్సు ఛార్జీల పెంపు అన్యాయం

### పేదల జేబులు గుల్ల చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

### సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడి....




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హైదరాబాద్ జంట నగరాల్లో సిటీ బస్సు కనీస ఛార్జీని ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా రూ.10 పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ దుర్మార్గమైన నిర్ణయం పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్ర అని ఆయన విమర్శించారు. ప్రతి ప్రయాణికుడిపై నెలకు కనీసం రూ.500 అదనపు భారం మోపడం అన్యాయం అన్నారు. బడుగుజీవులు, దినసరి కూలీలు ఎలా బతకాలని ఆయన ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు, టీ-24 టిక్కెట్ ఛార్జీలను పెంచింది చాలదన్నట్టు, ఇప్పుడు కనీస ఛార్జీపై కనికరం లేకుండా 50 శాతం ధరలను పెంచడం రేవంత్ రెడ్డి అసమర్థ, అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనం అని రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న మోసపూరిత విధానాలపై బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. రానున్న ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.



## మంత్రి వాకిటి శ్రీహరి కి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన యలమంచి ఉదయ్ కిరణ్...

మియాపూర్ వార్త మిర్రర్ : దసరా పండుగ సందర్భంగా, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ , తమ టీం సభ్యులతో కలిసి, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, చేపల పెంపకం, క్రీడలు మరియు యువజన సేవల శాఖామంత్రి వాకిటి శ్రీహరి ని కలుసుకున్నారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మంత్రినీ శాలువాతో సత్కరించి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రగతి, సామాజిక సంక్షేమం, ప్రజల అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని ఇద్దరు వైపులా ఉద్దేశ్యాన్ని వ్యక్తం చేశారు.



## ఘనంగా దుర్గమాత నిమజ్జనం వేడుకలు..

కొండాపూర్ వార్త మిర్రర్ :

కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ, బ్లాక్ లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా అమ్మవారికి ఉత్సవాలు జరుపుతున్నామని ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని . మహిళ సంఘాలు ఒకే కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని. ఈ సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ లాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని . ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాయాసింగ్. విజయలక్ష్మి. ఆదిలక్ష్మి. చంద్రకళ . దేవిక. వరాలు. భాగ్య. కుమారి . మునావతి. పద్మ కాలనీ వారు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు ఇచ్చింది

### కాంగ్రెస్ బాకీ కార్డు చూపిబాకీ చెల్లించి ఓటు అడుగమనండి

### మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, భగత్, భూపాల్



మిర్యాలగూడ, అక్టోబర్ 5:-( వార్త మిర్రర్) అప్పులు, అర్భటాలు ప్రజలు చైతన్యవంతులై అన్ని గమనిస్తున్నారు, ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన మేము ఎప్పుడు అండగా ఉంటామని మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఆదివారంమాడుగులపల్లి మండల కేంద్రంలోని వివిఎన్ గార్డెన్స్ లో స్థానిక సంస్థల సన్నాహక సమావేశంలో, మిర్యాలగూడ, నల్లగొండ, నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ ఈ సందర్భంగా కార్య కర్తలతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుంది అంటూ 22 నెలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కవ్యక్తికీ పడ్డ బాకీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ వచ్చే కాంగ్రెస్ నాయకుల నుండి వసూల్ చేయాలంటూ కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు వివరిస్తూ ప్రచారం రు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి కేసీఆర్ పరిపాలన కంటే మేము అద్భుతంగా చేస్తామని మాకు అవకాశం ఇవ్వండంటూ ప్రజలల్లోకి వెళ్ళి ఆరు గ్యారెంటీలు 420 హామీల కార్డు ఇచ్చి ప్రజలను అత్యాశకు గురి చేసి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం జరిగిందన్నారు..100 రోజులో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 22 నెలలు



గడుస్తున్నా గ్యారెంటీలు అమలు చేయలేదన్నారు.రైతులకి ఇస్తామని రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు పైగా రైతును రాజు చేస్తామని చెప్పి రైతులను రోడ్డు మీద నిలబెట్టారు.మహిళలకు ఇస్తామన్నా రూ. 2500లు ఇవ్వలేదన్నారు. వృద్దులు, వితంతువులు, వికలాంగులకి పెన్షన్స్ పెంచలేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టిండన్నారు.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మాటలకు,ఆశపడ్డ మహిళా సోదరీమణులు బోల్తాపడ్డారన్నారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల్లో చేసిన అప్పుల లెక్కలు కనిపిస్తున్నాయనీ రాష్ట్రంలో మాత్రం అభివృద్ధి సున్నా అన్నారు.ప్రజలు చైతన్యవంతులయ్యారని గమనిస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాకీ కార్డు, రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలన్నారు.కార్యక్రమంలో నాయకులు పాలుట్ల బాబయ్య, మోహిస్తాన్ అలీ, నవీన్ రెడ్డి, రాములు గౌడ్, పోకల రాజు ,శ్రీనివాస్ రెడ్డి, పగిళ్ల సైదులు, నరేందర్ రెడ్డి, కాసిం, మారుతి వెంకటరెడ్డి, యాదగిరిరెడ్డి, ఇంద్రారెడ్డి, సతీష్, శ్రావణ్ రెడ్డి, కోటిరెడ్డి, వెంకటాచారి, అఫ్జల్, సైదులు, కర్ర శ్రీను, గడ్డ శ్యామ్ ,శర్మ, కృష్ణయ్య, జంగయ్య, గోవర్ధన్, ఫంక్షనల్ చారి, మాజీ ఎంపీటీసీలు మాజీ జడ్పీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు

# నారాయణపూర్ జానకమ్మ చెరువు కట్ట మైసమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన...

### స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్...





యాదాద్రి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు ఇటీవల కురిసిన భారీవర్షలకు చెరువు నిండి అలుగు పోస్తున్నది.ఈ నేపథ్యంలో స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ చెరువు కట్ట పైన ఉన్న కట్ట మైసమ్మ గుడి వద్ద గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం కట్ట మైసమ్మకు మేకను బలిగా ఇచ్చారు.ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా మండల కేంద్రంలో వర్షాలు కురువక వ్యవసాయానికి త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి అని ఈ సంవత్సరము వర్షాలు అధికంగా కురిసి చెరువు నిండడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాపర్తి బుచ్చయ్య గౌడ్,చిలువేరు ముత్యాలు,ఉప్పల ఆంజనేయులు, ఏపూరి సతీష్,రాపర్తి సంతోష్ గౌడ్,రాపర్తి కరుణాకర్ గౌడ్,చిలివేరు బుగ్గ రాములు,సూరపెల్లి వెంకటేశం,బొమ్మగోని రమేష్ గౌడ్,చిలువేరు శంకర్,రాచకొండ గిరి,కురిమిద్ద గోపాల్,చెరుకుపల్లి శివ,పల్లె ఆనంద్ గౌడ్,నల్ల బోతు సైదులు,బైకని అశోక్ యాదవ్,గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

## పూజా మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న యలమంచి యలమంచి ఉదయ్ కిరణ్.....



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్‌లోని కాళిక అమ్మవారి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ , శరత్, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, వాసు తదితరులు భక్తిపూర్వకంగా పూజా మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, శ్రీ కాళిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమం అనంతరం, టెంపుల్ కమిటీ సభ్యులు రాచమల్ల కృష్ణ పటేల్ ,ఏకాంత్ గౌడ్, తాంద్ర రాంచందర్ కలిసి యలమంచి ఉదయ్ కిరణ్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తే కోర్టుల ద్వారా అడ్డుకోవడం సిగ్గుచేటు

### రిజర్వేషన్ వ్యతిరేకులని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి

### బీసీ నేత లింగంగౌడ్



మిర్యాలగూడ , అక్టోబర్ 5:- (వార్త మిర్రర్) రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుల ద్వారా అడ్డుకోవాలని చూడడం సిగ్గుచేటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆన్నారు. ఇన్ని సంవత్సరాలు బీసీలు వారి జనాభా కంటే అన్ని రంగాల్లో విద్యా,ఉద్యోగ,రాజకీయ తక్కువ శాతం అనుభవిస్తున్నారని బీసీలు ఉన్నది 60 శాతం అయితే వారు కల్పిస్తామన్నది 42 శాతం రిజర్వేషన్లేనని దానికి కొంతమంది కుట్రలు కుతంత్రాలు పన్ని రెడ్డి జాగృతికి చెందిన మాధవరెడ్డి హైకోర్టులో వంగా గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఇన్ని సంవత్సరాలుగా బీసీలకు రావాల్సిన వాటాను మీరు అనుభవించడం లేదా అని ప్రశ్నించారు. రిజర్వేషన్ వ్యతిరేకులను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు.



## కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు కాకా

మిర్యాలగూడ, అక్టోబర్ 5:-( వార్త మిర్రర్) నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడు మాజీ కేంద్ర మంత్రి కీ.శే గడ్డం వెంకటస్వామి కాకా అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ అన్నారు. కాకా జయంతి సందర్భంగా ఆదివారంమిర్యాలగూడ పట్టణంలోని నార్కెట్ పల్లి- అద్దంకి బై పాస్ రోడ్డు వై జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలలో ఆయన ప్రత్యక్షంగా పోరాటం చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాకా అని అన్నారు.హైదరాబాద్ లోని ఎంతోమంది కార్మికులకు, నిరుపేదలకు బస్తీలు కట్టించి వారి హృదయాల్లో దేవుడిగా కొలువై ఉన్నారని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడిరెక్క శౌరి, బి ఎస్పీ నాయకులు డాక్టర్ జె. రాజు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## బైట్స్ రెస్టారెంట్ అరేబియన్ రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి..సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 : మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మైత్రి పురం గాయత్రి నగర్‌లో బైట్స్ రెస్టారెంట్ మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అరేబియన్ రెస్టారెంట్లను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, రామిడి రామిరెడ్డి హెూటల్ యాజమాన్యం, సిబ్బంది మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విజన్ శేషాద్రి నగర్ కాలనీ పార్కు స్థలంలో మాస్క్ లైట్లను ప్రారంభించిన..బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ విజన్ శేషాద్రి నగర్ కాలనీ పార్కు స్థలంలో ఆదివారం కాలనీని సందర్శించి స్వయంగా విరాళంగా అందించిన మాస్క్ లైట్ను పెట్టించారు ,కొత్త మాస్క్ లైట్ ప్రారంభోత్సవం పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడుతూ మిగిలిన రోడ్డు పనుల గురించి చర్చించారు. ఆ పనులు వేగంగా పూర్తి చేస్తామని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.అలాగే, కాలనీలో జరుగుతున్న సామాజిక వ్యతిరేక కార్యకలాపాల గురించి, కాలనీ పార్క్ లాక్ పగలగొట్టడం , స్టార్టర్ బాక్స్ నష్టం వంటి సంఘటనలను కాలనీవాసులు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది,ఈ సమస్యను తక్షణం పరిశీలిస్తారని ఈ రకమైన సంఘటన లను మానిటర్ చేయడానికి రోటేటింగ్ కెమెరా త్వరలో ఏర్పాటు చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## త్రయోదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధిఅక్టోబర్ 05 ఆదివారం భానువాసరే ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం త్రయోదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం %–% సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, మల్లారెడ్డి, ఎల్ల మెల్లి సత్యనారాయణ, మార మహేష్, యశ్వంత్, చెన్నూరి శ్రీధర్, సత్యనారయణ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వేదనతో బలవన్మరణానికీ పాల్పడిన యువతీ



మిర్యాలగూడ , అక్టోబర్ 5:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డా తండాకు చెందిన బానోతు దాసు చిన్న కూతురు బానోతు అనుజ (19) ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని బలవన్మరణానికీ పాల్పడింది. హైదరాబాదులో గత నెల రోజులుగా సెల్ పాయింట్ లో పనిచేస్తూ దసరా పండుగ నిమిత్తం వారం రోజుల క్రితం ఇంటికి వచ్చి, అప్పటినుండి మానసికంగా బాధపడుతూ ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి గదిలోకి వెళ్లి తలుపులు వేసుకొని సీలింగ్ ఫ్యాన్ కొక్యానికి చీరతో ఉరి వేసుకొని చనిపోయినట్టు, ఈ విషయమై మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమని తెలిపారు.

## ఉదయం ఫౌండేషన్ కి ఇంటర్నేషనల్ పీస్ అవార్డు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన పంచతి బాలరాజు గత మూడు సంవత్సరాల నుండి జగిత్యాల జిల్లాలోనీ పలు గ్రామాల్లో నివసించేదాదాపు 60 నిరుపేద కుటుంబాలకు ఉదయం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. వాట్సాప్ మాధ్యమం గ్రూప్ లో ఉన్న సభ్యులు తమ పెళ్ళి రోజుల్లో లేదా పిల్లల పుట్టిన రోజుల్లో ఉదయం ఫౌండేషన్ కి తోచిన సహాయం అందిస్తారు. ఇలా వచ్చిన డబ్బుని కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు,లేదా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి బ్లడ్ డోనేషన్/ఆర్థిక సహాయం, చదువుకోడానికి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఉపయోగించడం జరుగుతుంది. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఉదయం ఫౌండేషన్ సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కే.చక్రవర్తి గారి ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ పీస్ అవార్డు అందజేశారు.ఫౌండర్ బాలరాజు మాట్లాడుతూ ఫౌండేషన్ కి సహకరిస్తున్న దాతలు అందరికీ మరియు మండల ఇన్చార్జిలు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తపరిచారు.



## ప్రముఖ వ్యాపారవేత్త సూధం శేఖర్ సాగర్ ఏకైక పుత్రుడు
## నవీన్‌బి మనీషా నిశ్చితార్థంలో పాల్గొన్న శేఖర్ సాగర్ మిత్రులు...

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి... ప్రముఖ వ్యాపారవేత్త సూధం శేఖర్ సాగర్ ఏకైక పుత్రుడు నవీన్‌బి మనీషా నిశ్చితార్థ కార్యక్రమం వనస్థలిపురంలోని పిస్తా హౌస్ హొటల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానిలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన శేఖర్ సాగర్ మిత్రులు వార్త మిర్రర్ యాదాద్రి జిల్లా రిపోర్టర్ గణేష్ సాగర్, నల్గొండ జిల్లా రిపోర్టర్ ఏలే భాస్కర్ అక్కనపల్లి వీరయ్య, కల్లెట్ల నరసింహ సాగర్, మొగిలి లక్ష్మణ్ సాగర్ లు పాల్గొని నూతన వధూవరులను అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించారు. ?

## ఆంటిలియా రహస్యాలు.. ముఖేష్ అంబానీ
## ఇంట్లో పని చేసే చెఫ్‌కి జీతం ఎంతో తెలిస్తే షాకవుతారు

ఈ ఆంటిలియా భవనంలో 600 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారట. వారు రాత్రింబవళ్లు కుటుంబానికి సేవ చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల కోసం ఒక మొత్తం అంతస్తు అంకితం చేశారు ముఖేష్ అంబానీ. దీనిలో వారి జీవనం, ఆహారం.. ఆసియాలో అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీ నివాసం అయిన ఆంటిలియా ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటి. ఈ భవనంలో ఉండే సదుపాయాలన్ని కూడా ఆసక్తికరంగానే ఉంటాయి. ముంబై దక్షిణ భాగంలో నిర్మించిన ఈ 27 అంతస్తుల భవనం దాని ఎత్తుకు మాత్రమే కాకుండా దానిలో లభించే సౌకర్యాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ విలాసవంతమైన ఇంటి అంచనా ధర దాదాపు 15,000 కోట్లు. ఈ భవనంలో ప్రతిది కూడా టెక్నాలజీతో కూడి ఉంటుంది.ఇది కూడా చదవండి: %ూఖెఓశీఅ%: అమెజాన్‌లో కొత్తగా 'యాడ్ టు డెలివరీ' ఫీచర్.. దీని ప్రయోజనం ఏంటో తెలుసా?600 మందికిపైగా ఉద్యోగులు:ఈ ఆంటిలియా భవనంలో 600 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారట. వారు రాత్రింబవళ్లు కుటుంబానికి సేవ చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల కోసం ఒక మొత్తం అంతస్తు అంకితం చేశారు ముఖేష్ అంబానీ. దీనిలో వారి జీవనం, ఆహారం, విశ్రాంతి కోసం సరైన ఏర్పాట్లు ఉంటాయి. ప్రతి ఉద్యోగికి ఎయిర్ కండిషన్డ్ గది ఉంటుంది. ఇది అంబానీ కుటుంబం తమ సిబ్బంది సౌకర్యాలను సమానంగా చూసుకుంటుందట.

# దేశభక్తి - హిందూ ఐక్యతే దేశ రక్షణకు పునాది

**శతాబ్ది ఖండ పథసంచలనం లో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కొంగరి సాయికృష్ణ**






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ ఖండ ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖండ కేంద్రంలో స్వయం సేవకులు ఘనంగా పథసంచలనం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కొంగరి సాయికృష్ణ ప్రధాన అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఈ దేశంలో పుట్టడం అదృష్టం అయితే, హిందువుగా పుట్టడం మహా అదృష్టం" అని పేర్కొన్నారు. హిందువులందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఆర్.ఎస్.ఎస్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సర్వాంగీణ వికాసం కోసం కృషి చేస్తోందని అన్నారు. సంఘం శతాబ్దిని పురస్కరించుకుని ఏడు రకాల కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. దసరా ఉత్సవాలతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, రెండవ దశలో జనజాగరణ కార్యక్రమాలు, జనవరిలో హిందూ సమ్మేళనాలు, ఫిబ్రవరిలో సద్భావన సదస్సులు, యువ సమ్మేళనాలు, మేధావుల సదస్సులు, చివరగా ప్రతి గ్రామంలో శాఖ ప్రారంభించే కార్యాచరణ కొనసాగుతుందని వివరించారు. దేశ సమాజ పరివర్తన వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ అనే "పంచ పరివర్తన" భావన సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసుర శక్తులపై దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, అదే ధర్మ రక్షణ కోసం 1925లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపించి దేశంలో ధర్మ ప్రతిష్ఠాపనకు నాంది పలికారని ఆయన స్మరించారు. స్వయం సేవకులు చిన్నతనం నుంచే పిల్లల్లో సాంప్రదాయ, సాంస్కృతిక విలువలను నాటే బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, జిల్లా సహశారీరక్ ప్రముఖ్ నూతికట్ల సత్యం, ఖండ బాధ్యులు దొంగ జితేందర్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, ఎద్దండి ముత్యం రాజు, తురగా రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, గాజెంగి అశోక్, గన్నవరం గంగాధర్, పందిరి లక్ష్మీనర్సయ్య, అంబల్ల శివ, చెంగళి మహేష్, ఆకుల మహేష్, కుర్మ చిన్న మల్లారెడ్డి, వాసం జలంధర్, సద్ది మహిపాల్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, చిలుకమర్రి మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. రాయికల్ నగరంతో పాటు పరిసర గ్రామాల నుండి గణవేషధారి సుమారు 430 మంది స్వయం సేవకులు ఈ పథసంచలనంలో పాల్గొన్నారు.

# మానవ శరీరంలోని షట్ చక్రాలు .వాటి వివరాలు (తిరుమల శంకర్)



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్, 5మూలధారం గుదస్థానం,

స్వాధిష్ఠానం తు మేహనంనాభిస్తు మణి పూరాఖ్యం హృదయాబ్జ మనాహతంతాలుమూలం విశుద్ధాఖ్యం ఆజ్ఞాఖ్యం నిటలాంబుజంసహస్రారం బ్రహ్మరంధ్ర ఇత్యగమ విదో విదుః%–% వీటిని ఊర్ధ్వలోక సప్తకమంటారు. 7. సహస్రారం %–% సత్యలోకం %–%ప్రమాతస్థానం. 6. ఆజ్ఞాచక్ర %–% తపోలోకం %–% జీవాత్మస్థానం. 5. విశుద్ధ చక్రం– జనలోకం %–%ఆకాశభూతస్థానం. 4. అనాహతం %–% మహర్లోకం %–%వాయుభూతస్థానం. 3.మణిపూరకం %–% సువర్లోకం %–% అగ్నిభూతస్థానం. 2.స్వాధిష్ఠానం %–% భువర్లోకం %–% జలభూతస్థానం.1. ఆధారము – భూలోకం–పృథ్వీభూతస్థాన1. మూలాధారచక్రం :మలరంధ్రానికి సుమారురెండంగుళాల పై భాగంలో ఉంటుంది. దీని రంగు ఎఱ్ఱగా (రక్తస్వర్ణం) ఉంటుంది. నాలుగురేకులుగల తామరపూవాకారంలో ఉంటుంది. దీనికి అధిపతి గణపతిబీ వాహనం %–% ఏనుగు. బీజాక్షరాలు వం %–% శం %–% షం అనేవి.2. స్వాధిష్ఠాన చక్రం :ఇది జననేంద్రియం వెనుక భాగాన, వెన్నెముకలో ఉంటుంది. అధినేత బ్రహ్మతత్త్వం. జలం %–% సింధూరవర్ణంలో ఉంటుంది. ఆరురేకుల పద్మాకారంలో ఉంటుంది. దీనికి అక్షరాలు బం %–% భం %–% యం %–% యం %–% రం %–% లం. వాహనం మకరం.3. మణిపూరక చక్రం :బొడ్డునకు మూలంలో వెన్నెముక యందుటుంది. దానికి అధిపతి విష్ణువు. పదిరేకుల పద్మాకారంలో ఉంటుంది. బంగారపు వర్ణంతో ఉంటుంది. అక్షరాలు డం %–% ఢం %–% ణం %–% తం %–% థం %–% దం %–% ధం %–% నం %–% పం. వాహనం కప్ప.4. అనాహత చక్రం :ఇది హృదయం వెనుక వెన్నెముకలో ఉంటుంది. దీనికధిదేవత రుద్రుడు. నీలం రంగులో ఉంటుంది. పన్నెండురేకుల తామరపూవులవలె ఉంటుంది. అక్షరాలు కం %–% ఖం %–% గం %–% ఘం %–% ఙ్ఞం %–% చం %–% ఛం %–% జం %–% ఝం– ఞం %–% టం %–% ఠం. తత్త్వం వాయువు. వాహనం లేడి.5. విశుద్ధచక్రం :ఇది కంఠము యొక్క ముడియందుంటుంది. దీనికధిపతి జీవుడు. నలుపురంగు. అక్షరాలు అం %–% ఆం %–% ఇం %–% ఈం %–% ఉం %–% ఊం %–% ఋం %–% ౠం %–% ఏం %–% ఆఇం %–% ఓం %–% ఔం %–% అం %–% అః. తత్త్వమాకాశం %–% వాహనం ఏనుగు.6. ఆజ్ఞాచక్రం:ఇది రెండు కనుబొమ్మల మధ్యలో భ్రుకుటి స్థానంలో ఉంటుంది. దీని కధిపతి ఈశ్వరుడు. తెలుపురంగు. రెండు దళాలు గల పద్మాకారంగా ఉంటుంది. అక్షరాలు హం %–% క్షం.7. సహస్రారంఇది కపాలం పై భాగంలో మనం మాడు అని పిలిచే చోట ఉంటుంది. దీనినే బ్రహ్మరంధ్రమంటాం. దీని కధిపతి పరమేశ్వరుడు. వేయిరేకుల పద్మాకృతితో ఉంటుంది. సుషుమ్నానాడి పై కొనమీద ఈ చక్రం ఉంటుంది. అక్షరాలు %–% విసర్గలు. దీనికి ఫలం ముక్తి. సత్యాన్ని గ్రహించడానికి మూడు ప్రమాణాలున్నాయి. అవి ప్రత్యక్ష, అనుమాన, శబ్ద ప్రమాణాలు. బ్రహ్మము నిర్గుణమైతే ఈ మూడు ప్రమాణాలలో దేనివల్ల కూడా నిర్గుణ బ్రహ్మం ఉనికిని గ్రహించలేము. ఇంద్రియాలకు, మనసుకు అందదు కనుక నిర్గుణ బ్రహ్మ జ్ఞానానికి ప్రత్యక్ష ప్రమాణం నిష్ప్రయోజనం అవుతుంది. నిర్గుణ బ్రహ్మం నిర్విశేషం అయితే అది అనుమాన ప్రమాణానికి కూడా అందదు. అలాగే నిర్గుణ బ్రహ్మాన్ని మాటలలో వర్ణించలేము కనుక శబ్ద ప్రమాణం (శృతి ప్రమాణం) కూడా దానికి పనికిరాదు. బ్రహ్మం స్వయం ప్రకాశకమైతే అది తనంతట తానే అభివ్యక్తం కావాలి. ఇక దానికి శృతిప్రమాణం దేనికి?జగత్తును మిథ్య అని, భ్రాంతి అని పేర్కొనడం కూడా చెల్లదు.రజ్జుసర్పభ్రాంతిలో రజ్జువు ఎంత సత్యమో సర్పభ్రాంతి కూడా అంతే సత్యం. ఆ భ్రాంతికి ఆధారం రజ్జువుకు, సర్పానికి గల పోలికలు. భ్రాంతి తొలగడానికి ఆధారం రెండింటికి గల తేడాలు. బ్రహ్మం విషయంలో అటువంటి భ్రాంతికి, భ్రాంతి నిర్మూలనకు అవకాశం లేదు. ఏ గుణాలు లేని బ్రహ్మం నిర్గుణం కనుక దానికి జగత్తుతో పోలికలకు, తేడాలకు అవకాశం లేదు. ఏ గుణాలు లేని బ్రహ్మం సగుణ సహితమైన జగత్తుకు ఆధారం ఎలా కాగలదు? బ్రహ్మం కేవలం జ్ఞానం అయితే అది అజ్ఞానానికి ఆధారం ఎలా అవుతుంది? చీకటికి కాంతి ఆధారం ఎలా అవుతుంది? తిరుమల శంకర్

# సంఘటిత భారత నిర్మాణమే ఆర్.ఎస్.ఎస్ లక్ష్యం

**-చినుకని యువరాజ**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 05

వ్యక్తి నిర్మాణం ద్వారా సంఘటిత భారత్ నిర్మాణమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ లక్ష్యమని ఆర్ ఎస్ ఎస్ పర్యావరణ సంరక్షణ తెలంగాణ ప్రాంత యువశక్తి కార్యవిభాగం సహ ప్రముఖ్ చినుకని యువరాజు అన్నారు.సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా లక్కారం గ్రామంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 1925 లో విజయదశమి పర్వదినం రోజున కేవలం ఐదుగురు బాలలతో పరమ పూజ్య డాక్టర్ జీ స్థాపించిన రా.స్వ.సం. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వేలాది శాఖలతో, లక్షలాది మంది స్వయంసేవకులతో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సంఘానికి ఊపిరి అయిన శాఖా పద్ధతి ద్వారా దేశం కోసం పని చేసే ఎంతోమంది కార్యకర్తలు నిర్మాణమై దేశ సేవలో ముందున్నారని అన్నారు. ఎక్కడ ఆపద వస్తే అక్కడ సేవలు అందించడానికి స్వయంసేవకులు ముందుంటారని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచ పరివర్తన్" పై ప్రత్యేక శ్రద్ధతో సంఘం కార్యక్రమాల రూపకల్పన చేసిందని చెబుతూ సమాజంలో ఎలాంటి అంతరాలు లేని సామాజిక సమరసత సాధన, కుటుంబ వ్యవస్థను శక్తివంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, స్వదేశీ భావనను పెంపొందించడం, పౌర విధులను సక్రమంగా పాటించడం–ఈ ఐదు విషయాల పట్ల సమాజంలో జాగృతి కల్పించడం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో కానుగు శేఖర్, బొమ్మకంటి శ్రవణ్,నక్కరగోని వెంకటేష్, గోపనబోయిన సతీష్,రమకాంత్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రిజ్‌లో వేడి పదార్థాలు పెడుతున్నారా? పెద్ద నష్టమే.. ఏంటో తెలుసుకోండి

%=వటతీఅస్త్రవతీఫ్శీతీ%: రిఫ్రిజిరేటర్‌లో అవసరమైన రిఫ్రిజెరాంట్ పేరుకుపోయినప్పుడు, కంప్రెసర్ పని చేయడం ఆగిపోతుంది. అలాగే రిఫ్రిజెరాంట్ లోపల చెక్కుచెదరకుండా ఉంటుంది. ఏదైనా వేడి వస్తువును ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు, ఫ్రిజ్ ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది కంప్రెసర్‌పై లోడ్ పెరుగుతుంది. ఇలా ఒకటికి రెండు సార్లు చేస్తే.. ఫ్రిజ్‌లో వేడి ఆహారాన్ని ఉంచే అలవాటు ఉందా? ఇలా చేస్తే ఎలాంటి హాని కలుగుతుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. వేడి ఆహారాన్ని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల ఒకటి కాదు రెండు ప్రతికూలతలు ఉంటాయి. మొదటి ప్రతికూలత ఏమిటంటే ఆహారం పాడైపోతుంది. రెండవ ప్రతికూలత ఫ్రిజ్‌కు నష్టం. చాలా మంది ఫ్రిజ్‌లో వేడి ఆహారాన్ని లేదా ఉడికించిన పాలను ఉంచడం చాలా పెద్ద తప్పు. హఠాత్తుగా ఏదో పని కోసం బయటకు వెళ్లవలసి వస్తుంది. ఆహారం బయట ఉంచితే చెడిపోతుందని భావించి వేడివేడి పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి తమకు తెలియకుండానే తమకే హాని చేసుకుంటున్నారన్నారు. ఇది కూడా చదవండి: %వీబఎవంప్ర ూఎఖెఅఅ%: ఆంటిలియా రహస్యాలు.. ముఖేష్ అంబానీ ఇంట్లో పని చేసే చెఫ్‌కి జీతం ఎంతో తెలిస్తే షాకవుతారు!అకస్మాత్తుగా బయటకు వెళ్లాల్సి వచ్చినా.. వేడిగా ఉండే ఆహారాన్ని లేదా వేడిగా ఉన్న పాలను రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం సరైంది కాదంటున్నారు. ఇలా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు నిపుణులు.ఇవి కూడా చదవండికంప్రెసర్‌పై లోడ్:రిఫ్రిజిరేటర్‌లో అవసరమైన రిఫ్రిజెరాంట్ పేరుకుపోయినప్పుడు, కంప్రెసర్ పని చేయడం ఆగిపోతుంది. అలాగే రిఫ్రిజెరాంట్ లోపల చెక్కుచెదరకుండా ఉంటుంది. ఏదైనా వేడి వస్తువును ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు, ఫ్రిజ్ ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది కంప్రెసర్‌పై లోడ్ పెరుగుతుంది. ఇలా ఒకటికి రెండు సార్లు చేస్తే తిండి, ఫ్రిడ్జ్ చెడిపోదు కానీ అలవాటుగా చేసుకుని రోజూ ఇలా చేయడం

# టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది

కరూర్ జిల్లాలో టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. దీనిలో కుట్ర కోణం ఉందని, విజయ్ ర్యాలీకి వచ్చిన తర్వాత కొంత సమయం పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని చేసిన ఆరోపణలపై తమిళనాడు విద్యుత్తు బోర్డు స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని ఆ రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి ధ్రువీకరించారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27, 2025 రాత్రి ఈ రోడ్డులోని వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ.. టీవీకే నుండి లేఖ అందిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలోఉంచుకొని.. విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారన్నారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం స్పందిస్తూ.. తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని తెలిపింది. ఆ పార్టీ ఏర్పాటుచేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు.



**టీవీకే నాయకులపై కేసు నమోదు**

అయితే ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. తమ నేత విజయ్ ర్యాలీ వేదికకు చేరుకున్నప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేశారని పేర్కొంది. దీంతో అభిమానులు ఆయన్ను చూసేందుకు ముందుకుకదిలారని.. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొక్కిసలాటకు ముందు కొంతసేపు కరెంటు సరఫరా నిలిచిపోయినట్లు పలువురు ప్రత్యక్షసాక్షులు చెప్తున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

**కావాలనే విజయ్ ఆలస్యంగా వచ్చారు**
**కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్**

చెన్నై: కరూర్‌లో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. "విజయ్ ర్యాలీ శనివారం ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. 11 గంటలకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మధ్యాహ్నం ఆయన అభిమానులను ఉద్దేశించి మాట్లాడాల్సి ఉంది. కానీ ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలుచోట్ల ఆగింది. వాటికి ఎలాంటి అనుమతి లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అక్కడ గుమిగూడిన వారికి ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను నటుడితో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది" అని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జిల్లా సెక్రటరీ మథియాళన్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఆనంద్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ తొక్కిసలాటకు సంబంధించి సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలను పోలీసులు పరిశీలిస్తున్నారని సమాచారం. తప్పుడు సమాచారవ్యాప్తి వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకే ఆ పరిశీలన అని తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో కుట్రకోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలంటూ టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది.

**కరూర్ పై కమిటీ**

తమిళనాడులోని కరూర్ లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ర్యాలీలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనపై ఎన్డీయే దృష్టి సారించింది. ఈ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు, వాస్తవాలను వెలికితీసేందుకు 8 మంది ఎంపీలతో కూడిన ఉన్నతస్థాయి నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ హేమమాలిని నాయకత్వం వహించనున్నారు.ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ బృందంలో మిత్రపక్షాలైన టీడీపీ, శివసేన పార్టీల ఎంపీలకు కూడా స్థానం కల్పించారు. టీడీపీ తరఫున ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే సభ్యులుగా వ్యవహరించనున్నారు. వీరితో పాటు కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రిజ్ లాల్, అపరాజిత సారంగి, రేఖా శర్మ వంటి బీజేపీకి చెందిన సీనియర్ ఎంపీలు కూడా ఈ కమిటీలో ఉన్నారుఇటీవల కరూర్ లో జరిగిన విజయ్ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి, సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో, ఎన్డీయే ఏర్పాటు చేసిన ఈ బృందం త్వరలోనే కరూర్ లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులు, స్థానిక అధికారులతో మాట్లాడి సమగ్ర వివరాలు సేకరించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది.

**చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి.. కరూర్ తొక్కిసలాట ఘటనలో 41కి చేరిన మృతుల సంఖ్య**

కరూర్ తొక్కిసలాట ఘటనలో తీవ్ర అస్వస్థకు గురైన ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. దాంతో ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి పెరిగింది. కరూర్ జిల్లాకు చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు సుగుణ శనివారం రాత్రి నటుడు విజయ్ ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో కిందపడి తీవ్ర అస్వస్థతకు గురైంది. అప్పటి నుంచి ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఇవాళ చనిపోయింది. ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరగా.. వారిలో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, 10 మంది చిన్నారులు ఉన్నారు. ఆ 10 మంది చిన్నారుల్లో ఐదుగురు బాలురు కాగా.. మరో ఐదుగురు బాలికలు. మృతుల్లో 34 మంది కరూర్ జిల్లాకే చెందిన వారు కాగా.. ఈరోడ్, తిరుప్పూర్, దిండిగల్ జిల్లాలకు చెందిన వారు ఇద్దరేసి ఉన్నారు. మరొకరు సాలెం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. ఓ 28 ఏళ్ల మహిళ, తన ఇద్దరు పదేళ్లలోపు కుమార్తెలు కూడా ఈ ఘటనలో మరణించారు. అక్టోబర్‌లో పెళ్లి కోసం నిశ్చితార్థం జరిగిన 24 ఏళ్ల యువకుడు, 24 ఏళ్ల యువతి కూడా ఈ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు.

## 'రాహుల్ ప్రాణాలకు ముప్పు'



న్యూఢిల్లీ: ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఆ లేఖలో కేసీ వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రింటు మహదేవ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై హత్యా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మహదేవ్ బీజేపీ ప్రతినిధి అని, ఒక మలయాళ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఈ విధమైన వ్యాఖ్యలు చేశారన్నారు. రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ?ప్రకటన చేశారని, ఇది ఎంతమాత్రం నోరు జారడం కాదని, పొరపాటు, అతిశయోక్తి అంతకన్నా కాదన్నారు. ఇది ప్రతిపక్ష నేత, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులలో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపని వేణుగోపాల్ పేర్కొన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడటం చూస్తుంటే రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి ఇవ్వవలసిన ప్రాథమిక భద్రతా హామీలకు భంగం వాటిల్లినట్లు అవుతుందని వేణుగోపాల్ అన్నారు. కాగా రాహుల్ గాంధీ భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇటీవల రాహుల్ గాంధీ భద్రతకు ముప్పు ఉందని హోంశాఖకు పలు లేఖలు రాసిందని వేణుగోపాల్ గుర్తు చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన ఒక లేఖ అనుమానాస్పద పరిస్థితుల్లో మీడియాకు లీక్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీని తమ హక్కుల పరిరక్షకునిగా భావిస్తున్న లక్షలాది మంది భారతీయులు ఆయనకు ప్రాణహాని ఉందని తెలిసి, తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, అందుకే దీనిపై హోంశాఖ త్వరగా, నిర్ణయాత్మకంగా, బహిరంగంగా చర్య తీసుకోవడంలో విఫలమైతే, ఈ చర్యకు సహకరించినట్లు అవుతుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## కన్సల్టెంట్‌గా పనిచేశా..
## రూ.241 కోట్లు సంపాదించా



పాట్నా: ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూపాయలు ఎందుకు ఇస్తాయి? కాంగ్రెస్ పాలనలో (కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్-ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు. కాగా, ప్రశాంత్ కిషోర్ దీనిపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా' అని అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. నిధుల సేకరణలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని అన్నారు. మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.

## రాజీనామాలు చేయకపోతే తొలగింపులే

అమెరికాలో లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం రాజీనామా చేస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ రాజీనామా కార్యక్రమంలో భాగంగా లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామాలకు సిద్ధమయ్యారు. దీనికి మంగళవారం తుది గడువు కావడంతో అంగీకరించిన వారందరూ ఆ రోజున రాజీనామా చేస్తారని భావిస్తున్నారు. ఒకవేళ ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయకపోతే పెద్ద ఎత్తున తొలగింపు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఫెడరల్ ఏజెన్సీలను వైట్‌హౌస్ ఆదేశించింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం. కాగా చెప్పినట్లు రాజీనామా చేసిన ఉద్యోగులకు ఎనిమిది నెలలపాటు అడ్మినిస్ట్రేటివ్ లీవ్ ఇచ్చి ఆ ఎనిమిది నెలల కాలానికి వేతనాలు, ఇతర ప్రయోజాలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందు కోసం ప్రభుత్వానికి 14.8 బిలియన్ డాలర్లు ఖర్చు కానుంది. అయితే ఉద్యోగుల తగ్గింపుతో దీర్ఘకాలికంగా ఏటా 28 బిలియన్ డాలర్లు ప్రభుత్వానికి ఆదా అవుతాయని అధికారులు చెబుతున్నారు.

## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ
## కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం



ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఇవాళ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్ అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

# నేను ఎక్కడికీ పారిపోను: నేపాల్ మాజీ ప్రధాని ఓలి



ఇంటర్నెట్ డెస్క్: ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్-జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ.. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా..? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని.. దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా.. విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా, రమేష్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్‌పోర్ట్‌లను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## నిజమైన జాతీయవాదులు
## నిన్నటి క్రికెట్ మ్యాచ్ చూడరు : సంజయ్ రౌత్




భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.

## మళ్లీ 'మెలోడీ' మూమెంట్:
## జార్జియా మెలోనీ ఆత్మకథకు మోదీ ముందుమాట




దిల్లీ: భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఈ స్నేహంతో మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట రాశారు. I Am Giorgia — My Roots, My Principles పేరిట రాసిన మెలోనీ ఆత్మకథ ఇండియన్ ఎడిషన్‌ను త్వరలో మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. దీనిని 'హర్ మన్‌కీ బాత్' అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ముందుమాట రాశారు. అది తనకు దక్కిన గొప్ప గౌరవం అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పీఎం మెలోనీ జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్‌లో మంచి ఆదరణ లభిస్తుంది" అని రాసుకొచ్చారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. ఎన్నో అంశాల్లో ఇరుదేశాల మధ్య సారుప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బుక్ అసలు వెర్షన్ 2021లోనే పబ్లిష్ అయి, బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. అప్పుడు మెలోనీ విపక్షంలో ఉన్నారు. 2025, జూన్‌లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు దానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. అప్పటినుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన జీ7 సదస్సులోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.